జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 26,ఫిబ్రవరి,2025 www.prajajyothinews.com పేజీలు : 8

## జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకి సహకరిస్తా

– ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

- టిఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాధ భీమా పత్రాలు అందజేత




# వేసవి దృష్ట్యా రక్షణ ఏర్పాట్లను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..

హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి :

రానున్న వేసవి దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు ప్రజలను వడగాలుల నుండి అప్రమత్తం చేయడంతో పాటు ఆయా శాఖల ఆధ్వర్యంలో రక్షణ ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రానున్న వేసవి కాలానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖలు వేసవిలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన అవగాహన అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో ఐదు వందల వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, షెడ్ నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల వద్ద చలివేంద్రాలని ఏర్పాటు చేయాలని, కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. నగర పరిధిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య సంరక్షణ సూత్రాలను తెలిపే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యా శాఖ అధికారులకు తెలియజేశారు. వేసవి కాలం దృష్ట్యా ప్రతి పాఠశాల, గురుకులాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో వడగాలుల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రజలకు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్య సంరక్షణ సంబంధించిన అంశాలను వైద్య ఆరోగ్య సిబ్బందిచే అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను చేయనున్నట్లు చెప్పారు. తప్పని పరిస్థితుల్లో ఎండలోకి వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, తలపాగ తప్పక ధరించాలన్నారు. తెల్లని వస్త్రాలను మాత్రమే ధరించాలని, తగినంత నీరు, ద్రవపదార్థాలను తీసుకోవాలని, ఎలాంటి మత్తు పదార్థాలను సేవించకూడదని అన్నారు. వడదెబ్బకు గురైన వారిని ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. సమావేశం అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడగాలుల నుండి సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ



2లో..

## నిర్దేశిత గడువులోగా ఉపాధి పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...




2

## సంఘమేశ్వరస్వామీ ఆలయానికి వెళ్లివద్దామా.. శివయ్యను దర్శించుకుందాం..!



సంగెం,(ప్రజాజ్యోతి):

మహాశివరాత్రి ఉత్సవాలలొ భాగంగా సంగెం మండల కేంద్రంలోని శ్రీ భవాని సామెత రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. రహదారులలో రంగురంగుల దీపాలను, తోరణాలను ఏర్పాటు చేశారు .మండల కేంద్రం నుండే కాకుండా చుట్టు ఉండే గ్రామాల నుండి వచ్చే భక్తుల కోసం తాత్కాలిక రోడ్ల మరమ్మతు చేశారు. భక్తుల కోసం మంచినీటి సౌకర్యం, చలువ పందిళు ,ప్రత్యేక సీసీ కెమెరాలతో పాటు భద్రత, ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాట్లు చేశారు.



2

## వేసవి దృష్ట్యా రక్షణ ఏర్పాట్లను పూర్తి చేయాలి



సమావేశంలో అడిషనల్ డిఆర్డీవో శ్రీనివాస రావు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, వైద్య విధాన పరిషత్ ఆర్ఎంవో డాక్టర్ బాలకృష్ణ, ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ రామాంజనేయులు, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సంఘమేశ్వరస్వామీ ఆలయానికి వెళ్లివద్దామా..

### శివయ్యను దర్శించుకుందాం..!



**సంగెం,(ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా సంగెం మండల కేంద్రంలోని శ్రీ భవాని సామెత రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.రహదారులలో రంగురంగుల దీపాలను,తోరణాలను ఏర్పాటు చేశారు.మండల కేంద్రం నుండే కాకుండా చుట్టు ఉండే గ్రామాల నుండి వచ్చే భక్తుల కోసం తాత్కాలిక రోడ్ల మరమ్మతు చేశారు.భక్తుల కోసం మంచినీటి సౌకర్యం,చలువ పందిళ్లు,ప్రత్యేక సీసీ కెమెరాలతో పాటు భద్రత,ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాట్లు చేశారు.

**సంఘమేశ్వరస్వామి కార్యక్రమాలు ఇలా ఉన్నాయి..**

-పరమ పవిత్ర మైన శివరాత్రి మహా పర్వదిన సందర్భంగా ఉదయం 4:30 నిమిషాలనుండి 9:00 గంటల వరకు గర్భాలయంలో అభిషేకములు.

-ఆలయ ఆవరణలో ఉన్న ఉపలింగమునకు ఉదయం 9:00 నుండి 12:00వరకు అభిషేకం..అనంతరం సర్వ దర్శనములు.


-11:00 గంటలకు మహిళలకు ప్రత్యేకంగా కుంకుమర్చనలు..

-సాయంత్రం 6:00 సాంస్కృతిక కార్యక్రమములు. -రాత్రి 12:00 గంటలకు లింగోద్భవ సమయమున శివాదిక్ష స్వాములతో అభిషేకం.

-12:30 నిమిషాలకు శ్రీ గంగా భవాని సమేత సంఘమేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించనున్నారు

**మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి:ఆలయ చైర్మన్ కందగట్ల నరహరి**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ నరహరి పేర్కొన్నారు.గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని అందుకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు.భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు.నేటి మహాశివరాత్రి జాగరణ కోసం ఇప్పటికే పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.



# జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకి సహకరిస్తా

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర - టిఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద భీమా పత్రాలు అందజేత**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటిని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగోని ఆదేశాలమేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అందచేస్తున్న ఉచిత ప్రమాదభీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర ను కలిసి జర్నలిస్టుల దాడుల కమిటిని పునరుద్ధరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులుపడుతుంటారని ఆ సమయంలో వీరికి ప్రమాద భీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.జర్నలిస్టులందరికీ ప్రమాద భీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.టిఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్,గౌరవ అధ్యక్షుడు పడమటింటి నగేష్, ఉపాధ్యక్షుడు నాగపురి హరినాథ్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు,ఈసీ మెంబర్లు కవ్వంపల్లి అనిల్ కుమార్,సాంబరాజు, గంద్రత్ విజయ్ కుమార్,పెండెం భిక్షపతి,చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా ఉపాధి పనులను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి.**

నిర్దేశిత ఉపాధి హామీ పనులను మార్చి 31వ తేదీ నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పీచరలో రూ. 2.80 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రైతుల పంట కుంట (ఫార్మ్ పాండ్), రూ. 84 వేలతో నిర్మిస్తున్న పాడి పశువుల షెడ్( క్యాటిల్ షెడ్)ను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఎంతమంది కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యారనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు . 79 మంది ఉపాధి పనులకు హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. అదేవిధంగా మల్లికుదుర్లలో ఉద్యాన పంట సాగులో భాగంగా రూ. 2.60 లక్షల వ్యయంతో ఎకరం విస్తీర్ణంలో అత్యధిక(335) మామిడి మొక్కలు నాటిన తోటను కలెక్టర్ సందర్శించి వాటిని గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీలకు నిబంధనల మేరకు పని దినాలను కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్టు, షెడ్ నెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్దేశిత లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలన్నారు.మల్లికుదుర్లలో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి వాటి పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి మల్లయ్య, తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ల్లో కార్యదర్శుల అవినీతి పై విచారణ జరపాలి

**- ములుగు జిల్లా టి ఏమార్పిఎస్ అధ్యక్షుడు గాజర్ల రాజు మాదిగ**

**మంగపేట, ఫిబ్రవరి25 (ప్రజా జ్యోతి ):** మంగపేట మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు లేక అధికారుల పాలనలో అనేక మంది పంచాయతీ కార్యదర్శులు అవినీతి కి పాల్పడుతున్నారని ములుగు జిల్లా టి ఏమార్పిఎస్ అధ్యక్షుడు గాజర్ల రాజు మాదిగ ఆరోపించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగపేట మండలంలో కొంతమంది కార్యదర్శులు వివిధ రకాల అభివృద్ధి కారణాలతో నిధుల దుర్వినియోగం కు పాల్పడుతున్నారని వివిధ దిన పత్రికల్లో వచ్చిన కథనాలతో అధికారులు మాత్రం నామ మాత్రంగా విచారణ జరిపి చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు అనుకొంటున్నారు.గతంలో కమలాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహం పేరుతో నిధులు దుర్వినియోగం అయినా దానిపై విచారణ జరుగలేదని అలాగే అదే గ్రామంలో గత పంచాయతీ కార్యదర్శి ఆయన భార్య కూడా ప్రస్తుత మండల పంచాయతీ అధికారి అగ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గావిధులు నిర్వర్తిస్తున్న సమయంలో కంప్యూటర్ ఆపరేటర్ జీతం పేరుతో లక్షకు పై గా డ్రా చేసారని, విధి దీపాల పేరుతో లక్షలు డ్రా చేసారని వరుస కథనాలు వచ్చిన అధికారులు పట్టించుకోకపోవటం పై అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తుంది అని ఆయన అన్నారు. మండలంలోని బాలన్న గూడెం పంచాయతీ కార్యదర్శి కారోబారు భార్య పేరుమీద నిధులు డ్రా చేసిన విషయం పై కూడా ఎలాంటి విచారణ జరుగలేదు అని ఆయన ఆరోపించారు. మండలంలో కొందరు కార్యదర్శులు గ్రామపంచాయతి కి రాకుండా ప్రజల సమస్యలు పక్కన పెడుతున్నారు అని కూడా చాలా గ్రామాల్లో ప్రజలు ఆరోపిస్తున్నారు. కాని విచారణ జరుపాల్సిన అధికారులు మాత్రం ఏమి పట్టించుకోనకుండా నిమ్మకూనిరెత్తినట్లు వ్యవహారిస్తున్నట్లు గాజర్ల రాజు ఆరోపించారు.ప్రజా సమస్యల కన్నా కార్యదర్శుల స్వలాభం కోసం వారు పనిచేస్తున్నట్లు వ్యవహారుస్తున్న కార్యదర్శులపై అధికారులు విచారణ జరిపి ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూసి గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని ములుగు జిల్లా టి ఏమార్పిఎస్ అధ్యక్షుడు గాజర్ల రాజు మాదిగ కోరారు.



## డాంగి నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ ఆర్ .ఆర్. ఫౌండేషన్. నిత్యా వసరాలు పంపిణీ.



**రాయపర్తి ,ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళ వారంరాయపర్తి మండలం దుబ్బ తండా గ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డంగి నర్సింహా భార్య డంగి దళి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఎస్.అర్.అర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి.

ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి గ్రామ పార్టీ ఇంచార్జి పరుపాటి రవీందర్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ దేదావత్ వెంకన్న, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్,¯ మాణిక్ చందు పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, దేదావత్ ఉపేందర్, మేగ్య, రవి, దేదావత్ హరి, వెంకన్న పాల్గొన్నారు..2

## ఓకే తండా ఆంజనేయ స్వామి ఆలయానికి30,000 రూపాయలు విరాళము అందచేసిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్.



**రాయపర్తి, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండలం ఏ కే. తండా గ్రామంలోత్వరలో జరుగనున్న బొడ్రాయి పండుగ ఉత్సవాలలో భాగంగానూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంనికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30,000 రూపాయలు చందా రూపంలో ఇచ్చిన ఎస్.అర్.అర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్ఎస్ .పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ డబ్బును మంగళవారం గ్రామ పెద్దలకు, కమిటీ నాయకులకు అందజేసినరాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాలోత్ వసుంధర్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు హలవత్ రమేష్, మాజీ ఉప సర్పంచ్ మునవత్ రవి, పార్టీ ముఖ్య నాయకులు బోడ పిర్యా, తదితరులు పాల్గొన్నారు.3

## ఆర్థిక సహాయం చేసిన సామాజిక సేవా యూత్ సభ్యులు



**మహాముత్తారం,ఫిబ్రవరి 25. ప్రజాజ్యోతి**

యామన్ పల్లి సామాజిక సేవా యూత్ 10 మంది యూత్ సభ్యులు ఆర్థిక సహాయం చేసి తమ మంచి మనస్సు చాటుకున్నారు.భూపాలపల్లి మండలంలోని బెడ్డలపల్లి గ్రామానికి చెందిన బేబడి రమేష్ కవిత కూతురు అక్షర (14) పుట్టుకతో పోలియో వచ్చింది.విషయం తెలుసుకున్న సామాజిక సేవా యూత్ సభ్యులు ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల రైస్ బాగ్ ఐదు లీటర్ల నూనె క్యాన్ అందజేశారు.చిన్నారి కుటుంబానికి సాయం చేసిన సామాజిక సేవ యూత్ సభ్యులకు బేడ్డలపల్లి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు

**- ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ**



**వెంకటాపురం, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఈసీ ధనాకర్ కృషితో మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు కడపాక రాజశేఖర్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలోకి సోడి గణేష్ ,కుర్సం రమేష్,వంకాయల సమ్మయ్య ఈ ముదు కుటుంబాలకు సంబంధించిన వాళ్లను జిల్లా అధ్యక్షులు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

అనంతరం రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ..ఈ మూడు కుటుంబాలు బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం ఎంతో శుభ పరిణామమని,ప్రస్తుత పరిస్థితుల్లో బహుజన వాద రాజకీయాల్లో భాగస్వామ్యం అవ్వడం వారి చైతన్యానికి నిదర్శనం అన్నారు.కొత్తగా పార్టీలో చేరిన కుటుంబాలకు పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.ఎస్టీ, ఎస్సీ,బీసీ రాజ్యాధికారానికై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్,ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు,ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్,వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు నేత్రానందు,ప్రధాన కార్యదర్శి బొల్లే సతీష్,సోడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ప్రత్యేక పూజలు

**ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత**



**రాయపర్తి, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి.**

రాయపర్తి మండలంలోని గణేష్ కుంటా తండా లో గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు మంగళ వారం దుర్గమ్మ తల్లి పండుగ లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని గణేష్ కుంటా తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర సందర్భంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.భక్తులతో కలిసి వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేసి, గ్రామ ప్రజలతో కలిసి పండుగలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.దుర్గమ్మ తల్లి అనుగ్రహం మన అందరికీ లభించాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబెడతాయి. దేవతామూర్తుల పూజల ద్వారా మన మనశ్శాంతి పెరుగుతుంది, కుటుంబాలలో ఐక్యత, ఆనందం ఏర్పడుతుంది. గ్రామ అభివృద్ధికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. భక్తి, భవితవ్యాన్ని కలిసి నడిపించగలిగితేనే గ్రామాలు సుసంపన్నంగా మారతాయి పేర్కొన్నారు.వారు గ్రామ ప్రజల సతమస్యలు తెలు సుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహా యం చేస్తామని హామీ ఇచ్చారు. వారు అమ్మవా రిని దర్శించుకొని పూజలు చేశారు..ఈ వేడుక లో పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, గ్రామ స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు,గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**- పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి.**

**రాయపర్తి, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి.**



రాయపర్తి మండలంలో వివిధ కార్యక్రమాలు ముగించుకొని, పాలకుర్తి వెళ్ళిపోతున్న సందర్భంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాయపర్తి మండలంలోని కొలనపల్లి గ్రామంలో ట్రాలీలో అమ్ముతున్న కందగడ్డలను చూసి, తన వాహనాన్ని ఆపి, స్వయంగా రైతుల దగ్గర కందగడ్డలను కొనుగోలు చేశారు. వారు ఈ చర్య ద్వారా రైతుల పట్ల తన అనుబంధాన్ని, ప్రేమను చూపించారు. అలాగే, వారు రైతుల యోగక్షేమాలను తెలుసుకోవడం కోసం వారి ఆవశ్యకతలు, సమస్యలను పట్టుకుని, స్వయంగా వారి పంటలను కొనుగోలు చేశారు..ఈ సందర్భంలో, కొలనపల్లి గ్రామంలో ఉన్న మహిళలు ఝాన్సీ రెడ్డి ని చూసి ఆప్యాయంగా పలకరించి, బాగున్నారా మేడం అని అడిగారు. వారు ఆ మహిళలతో కొద్దీ సమయం సంతోషంగా గడిపి, గ్రామస్తులతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నారు.అంతేకాకుండా, ఝాన్సీ రెడ్డి గ్రామస్తులకు భరోసా ఇచ్చారు, ఎవరికి ఏ ఆపద వచ్చినా, నియోజకవర్గంలో ఏ విషయం అయినా మమ్మల్ని సంప్రదించండి. మేము మీకు సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాం. అని చెప్పా రు. ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరిలో కలిసి ఉండటం నాకు ఎంతో ఇష్టం. పాలకుర్తి నియోజకవర్గం నా సొంత ఇల్లు. మీరు అందరూ నా తోబుట్టువులు అని సంతోషంగా వ్యాఖ్యానించారు. వారు గ్రామస్తులపై ఉన్న ప్రే మను, అనుబంధాన్ని మరింత పెంచుకున్నారు.ఈ వి ధంగా గ్రామస్తులతో మెలమెలా కలిసి, వారి అవ సరాలను తెలుసుకోవడానికి, వారి సంక్షేమం కోసం ఎప్పుడూ కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## "సంఘమేశ్వర స్వామి"..దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి..!



**సంగెం,ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి):**

మండలంలోని శ్రీ గంగా భవాని సమేత సంఘ మేశ్వరస్వామి దేవాలయంలో శివరాత్రి బ్రహ్మో త్సవ ములో భాగంగా నిత్య పూజలు ,గణపతి నవగ్రహ రుద్ర పంచాయతన మూల మంత్ర హోవ నము లు జరుపుతున్నామని ఆలయ అర్చకులు అప్పే నాగేంద్రస్వామి తెలిపా రు. నేడు పరమ పవిత్రమైన మహాశివరాత్రి పర్వ దిన సందర్భంగా ఉదయం 4:30 నుండి 9:00 గంటల వరకు గర్భాలయంలో అభిషేక ములు జరుపబడునని తెలిపారు.అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న ఉపలింగమునకు ఉద యం 9:00 నుండి 12:00 వరకు అభిషేకం జరు పబడునని అన్నారు.సర్వ దర్శనములు ఉంటా యని 11:00 గంటలకు మహిళలకు ప్రత్యేకం గా కుంకుమార్చనలు జరుపబడు నని,సాయ ంత్రం 6:00 సాం స్కృతిక కార్యక్రమ ములు రా త్రి 12:00 గంటలకు లింగోద్భవ సమయమున శివాదిక్ష స్వాములతో అభిషేకం జరిపించబడు నని, 12:30 నిమిషాలకు శ్రీ గంగా భవాని సమేత సంఘ మేశ్వరస్వామి కళ్యాణం జరుపబ డునని ఆలయ అర్చకులు అప్పే నాగేంద్రస్వామి తెలిపారు.

## గణేష్ కుంట దుర్గమ్మ దేవాలయం, ఉత్సవాలకు 40000 విరాళం

**రాయపర్తి ,ఫిబ్రవరి 25 , ప్రజా జ్యోతి.**

రాయపర్తి మండలం,గణేష్ కుండా తండా గ్రామానికి చెందిన,గ్రామస్తులు త్వరలో జరగనున్న దుర్గమ్మ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించగా,అందుకు సానుకూలంగా స్పందించి ఉత్సవ ఏర్పాట్లకై హనుమన్ల ఝాన్సీ- రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ ద్వారా రూ.,40,000 విరాళం అందించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి.గణేష్ కుంట తండా,గ్రామంలో త్వరలో జరగనున్న, బొడ్రాయి ప్రతిష్టాత్మనా,హనుమాన్,దుర్గమ్మ ఉత్సవాలు,ఉన్నందున,ఆలయాల అభివృద్ధికి మరియు ఉత్సవ ఏర్పాట్లకై,విరాళం అందించిన,నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని గ్రామస్తులు ఉత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించి, ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్దన పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



సరికొండ కృష్ణారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్రా మల్లయ్య,మునావత్ రవి, మునావత్ శ్రీనివాస్, మునావత్ హరిలాల్,ఈర్య ,మునావత్ రఘు, సుధాకర్,మునావత్ మోహన్ పాల్గొన్నారు.5

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రండి..!

**-మంత్రి ఎమ్మెల్యే కూడా చెర్మన్ ను ఆహ్వానించిన కుంటపల్లి రామలింగేశ్వరస్వామి చైర్మన్ ఇందూరి శివారెడ్డి కమిటీ సభ్యులు**



**సంగెం,ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి):** మండలంలోని కుంటపల్లి గ్రామంలో శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి పర్వదినమున శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో బక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ ఇందూరి శివారెడ్డి అన్నారు.మంగళవారం రోజున గోడ పత్రిక ఆవిష్కరణ చేసి,దేవాదాయ అటవీశాఖ మంత్రివర్యులు కొండ సురేఖ-మురళీధర్ రావు,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట రామిరెడ్డి,చొల్లేటి మాధవరెడ్డికి ఆలయ చైర్మన్ ఇందూరీ శివారెడ్డి ఆధ్వర్యంలో ఆహ్వానం పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి జున్న దేవేందర్,ఎంతల ప్రతాప్ రెడ్డి,వెంకటయ్య, మినుముల రాజు,జున్న రమేష్,జున్న రాజ్ కుమార్,పాశం రాజు,జక్క చెరాలు, పులిపాటి మధు,పైడి,చిర్ర సునీల్, కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



# మొక్కజొన్న కంపెనీల ఆర్గనైజర్స్ తో ఆర్డీవో సమావేశం



**వెంకటాపురం,ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బహుళ జాతి కంపెనీల మొక్కజొన్న సాగు వల్ల నష్టపోయిన రైతుల ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మంగళవారం వెంకటాపురం తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో ఏ వెంకటేష్ సమక్షంలో మొక్క జొన్న విత్తనోత్పత్తి కంపెనీల ఆర్గనైజర్స్ ,రైతుల మధ్య ఒప్పందాల విషయంలో వ్యవసాయ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కంపెనీల ఆర్గనైజర్స్ వద్ద ఉన్న రైతుల జాబితాను అధికారులకు అందజేయాలని కోరారు.ఈ జాబితాను అనుసరించి బుధవారం నుండి గ్రామాలవారిగా(08)మంది ఏ ఈ.ఓ.లు గ్రామాలను సందర్శించి మొక్కజొన్న పంటలు వేసి నష్టపోయిన ప్రతి రైతును వ్యక్తీగతంగా కలిసి వారి వాంగ్మూలం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.దీని ఆధారంగా ఎవరైనా రైతులు కంపనీ ద్వారా,ఆర్గనైజర్స్ ద్వారా గాని విత్తనోత్పత్తి కి సంబంధించి ఏమైనా నష్టం ఏర్పడినట్లయితే దానిని అంచనావేసి నష్టపరిహారం అందించాలని ఆర్గనైజర్స్ ను ఆదేశించామని తెలిపారు. భవిష్యత్ లో ఎటువంటి లిఖిత పూర్వక ఒప్పందాలు లేకుండా విత్తనోత్పత్తి కంపెనీలుగాని,వాటి ఆర్గనైజర్స్ గాని ఎటువంటి కార్యక్రమాలు కొనసాగించరాదని,రైతులు కూడా విత్తనోత్పత్తి కి సంబంధించి ఒప్పందాలు,వ్రాత పూర్వకంగా చేసుకోన్న పిదప మాత్రమె ముందుకు సాగాలని కోరారు.భవిష్యత్ లో ఎటువంటి రాత పూర్వక ఒప్పందాలు లేకుండా పంటలు కొనసాగించి నట్లుయితే ఆ కంపెనీలపై,ఆర్గనైజర్స్ మీద చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియపరిచారు. ఆదేవిధంగా కంపెనీలు,ఆర్గనైజర్స వలన ఎవరైనా రైతులు ఇబ్బంది పడినట్లయితే స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేయలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎ.వో వి సురేష్ కుమార్ తాసిల్దార్ లక్ష్మీ రాజయ్య,వ్యవసాయ శాఖ అధికారులు,ఆర్గనైజర్స్ పాల్గొనడం జరిగింది.

## మంగపేట పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**మంగపేట, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ):** జడ్పీహెచ్ఎస్ మంగపేట పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శ్రీ పి మేనక మేడం అధ్యక్షతన మంగళవారం రోజున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా జడ్పీహెచ్ఎస్ మల్లూరు పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రఘు మరియు ఎంపీపీ ఎస్ మంగపేట పాఠశాల ఉపాధ్యాయురాలు అంజువా వ్యవహరించారు పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుగా వి.అక్షర ఎంఈఓ గా తేజస్విని,డీఈవోగా అరవింద్, ఆర్జెడిగా ఎస్కే సమీర్ రాజా, ఎమ్మెల్యేగా ఎస్కే రషీద్ మినిస్టర్ గా ఎస్కే నాజరీన్ కలెక్టర్గా కే కావ్య, ఎమ్మార్వో గాడి చరణ్ కుమార్, అటెండర్లుగా ప్రశాంత్, అబ్దుల్ వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# గణేష్ కుంట తండా దుర్గమ్మ దేవాలయంలో ఎర్రబెల్లి ప్రత్యేక పూజలు

**ప్రజలందరికీ శుభాకాంక్షలు.**
**ఇల్లులు తిరిగి క్షేమ సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**



**రాయపర్తి, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి.**
రాయపర్తి మండలం లిగణేష్ కుంట తండా గ్రామంలోదుర్గమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, స్థానిక నాయకులు, ప్రజల వినతి మేరకు ఇంటి ఇంటికి తిరిగి పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు .ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆలయాల్లో ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలి

**- నవ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** దేవాలయాల్లో ముఖ్య పండుగల సమయంలో వికలాంగులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్ కోరారు. మంగళవారం నగరంలోని పాపయ్యపేట చమన్ లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సమావేశంలో ఎండి అజీమ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, వికలాంగులందరికి శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పండుగల సందర్భాలలో వికలాంగులకు ఆలయాల్లో దైవదర్శనాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి ఆలయంలో ఒక వీల్ చైర్ ను ఏర్పాటు చేయాలని, వికలాంగులకు ప్రత్యేక దర్శనం కల్పించే సౌకర్యం అందించాలని ఈ సందర్భంగా దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి దీకొండ సాయిరామ్, సాదిక్, చెన్నూరి మహేష్ మరియు పలువురు వికలాంగులు పాల్గొన్నారు.



# విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు



**మరిపెడ,ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి)**
విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలుచేపడుతున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ జె.నరేష్అన్నారు.మండలంలోని ఎల్లంపేట విద్యుత్ సబ్ స్టేషన్ వీరారం గ్రామానికి రూ.9.23 లక్షలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్రేకర్ ను ఎస్ఈ నరేష్ మంగళవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చిన్న గూడూరు మండలం విస్సంపల్లి,తుమ్మల చెరువు తండా,మరిపెడ మండలం వీరారం, బోట్యతండ గ్రామాలకు ఒకటే బ్రేకర్ ఉండడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడేది అన్నారు.దీంతో ఇరు గ్రామాల ప్రజలు,రైతులు ఇబ్బందులు పడవలసి వచ్చిందన్నారు.వారి అభ్యర్థన మేరకు వీరారం గ్రామానికి రూ.9.23 లక్షల నిధులు వెచ్చించి సపరేట్గా బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి ఈ ఇరు గ్రామాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం ఉండదని ఈ తెలిపారు.ఈ రెండు గ్రామాలకు ఈ రోజు నుంచి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు సరఫరా అవుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని పలు విద్యుత్ సమస్యలను పరిష్కారానికి నిరంతరాయంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్స్ట్రక్షన్ డి ఈ సునీత దేవి,తొర్రూర్ డి ఈ మధుసూదన్, మరిపెడ ఇంచార్జ్ ఏడిఈ,ఎల్లంపేట ఏఈ బి.అజయ్, ప్రొడక్షన్ ఏడీఈ లోకనాథ్ రెడ్డి,డిఈ విద్యాసాగర్,చిన్న గూడూరు ఏఈ నవ్య, ఎల్లంపేట సబ్ ఇంజనీర్ రుబీనా, లైన్ మెన్,లైన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**టేకుమట్ల ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్**
మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎండి మొయినుద్దీన్ కుమారుడి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి,నాయకులు కూర వెంకట్రాజిరెడ్డి పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ఫోటోగ్రాఫర్ శ్రీకాంత్ కు నివాళులు



**పరకాల, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి**
ఉమ్మడి వరంగల్ జిల్లా నడికూడ మండలం నార్లపూర్ కు చెందిన ఫోటోగ్రాఫర్ ఎస్. శ్రీకాంత్ ఇటీవల గుండె నొప్పితో మృతి చెందారు. ఈ సభ్యుడు రాష్ట్ర సంఘము 10 రూ కుటుంబ భరోసా స్కీమ్ లో ఉన్నారు. వారి ఆకస్మిక మృతి కి జిల్లా సంఘము తరుపున ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపిన జిల్లా సంఘము సభ్యులు రవీందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, కొడపాక భాస్కర్ జిల్లా ఆర్గనైజర్ పరకాల అవుట్డోర్ అధ్యక్షులు కనుకుంట్ల కృష్ణ, కార్యదర్శి రాజు, బొమ్మ శీను, పట్టాభి రామయ్య, పిట్ట తిరుపతి, అశోక్, కొండ సతీష్, అఖిల్, రాంబాబు, బాపిరెడ్డి , రాజు, పాషా, దొమ్మటి శీను, శివ, కార్తీక్ ,వంశీ, రమేష్ ,మూర్తి కుమార్, వినయ్, రవి, సుమన్, చిరంజీవి, గోపి, వంశీ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జీ ఎస్సార్.



**చిట్యాల ( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 25,**
మండలంలోని చల్లగరిగ గ్రామ కాంగ్రెస్ పార్టీ నేత దూదిపాల రాజిరెడ్డి ఇటీవల మృతి చెందారు. మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రాజు రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## ఏఎన్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసిన సహకార సంఘాలు

**- పాత విధానాన్నే కొనసాగించాలని వినతి**
**- కాంట్రాక్టర్ విధానాన్ని తెస్తే ఆదివాసీలకు అన్యాయం**
**- సీనరేజ్ నిధులు స్థానిక సంస్థలకు కేటాయించాలి**




**ములుగు జిల్లా స్టాపర్ ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ప్రభుత్వం తెస్తున్న నూతన ఇసుక పాలసీ షెడ్యూల్ చట్టాలకు లోబడి ఉండాలని పరస్పర గిరిజన సహకార సంఘాలు డిమాండ్ చేశాయి.మంగళవారం ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,ముర్రం రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆదివాసీ ఇసుక సొసైటీ అసోసియేషన్ నాయకులు ముర్రం రామలక్ష్మి,వాసం రజిని,సభక కుమారి, పద్మ,అన్ని సంఘాల సభ్యులు కలెక్టర్ దివాకర టీ.ఎస్ ను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలిశారు.పాత ఇసుక పాలసిని కొనసాగించాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.కొత్త విధానంలో కాంట్రాక్టర్ ని తెస్తే ఆదివాసీ ఇసుక సొసైటీలు నిర్వీర్యం అవుతాయని నాయకులు తెలపడం జరిగింది.ఆదివాసీ సంఘాలకు మైనింగ్ నిర్వహణ ఇవ్వడం కారణంగా ఆదివాసీలు ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు.సీనరేజ్ నిధులను డి.ఎం.ఎఫ్.టి కి కేటాయించడం సరికాదన్నారు.మైనింగ్ జరిగే ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి నిలిచిందన్నారు.సీనరేజ్ నిధులను స్థానిక గ్రామపంచాయతీలకు కేటాయించాలని పేర్కొన్నారు.షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరుల పట్టా భూముల్లో మైనింగ్ అనుమతులు ఇవ్వొద్దని పేర్కొన్నారు.సొసైటి లకు జీత భాత్యాలుగా షేర్ క్యాపిటల్ ప్రతి కిబిక్ మీటర్ కు మూడు రూపాయలు చెల్లించాలని అన్నారు. కిబిక్ మీటర్ కు ఇస్తున్న 220 రూపాయలు సరిపోవడం లేదన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.500 వరకు పెంచాలని కోరారు.డంపింగ్ యార్డ్ కు యాభై వేలు చెల్లించాలన్నారు.కలెక్టర్ దివాకర టి ఎస్ స్పందిస్తూ షెడ్యూల్ ప్రాంతంలో ఇసుక విధానంలో ఎటువంటి మార్పులు ఉండక పోవచ్చు అన్నారు.గిరిజన చట్టాలకు అనుగుణంగానే ఉంటుందని సొసైటీ సభ్యులకు వివరించారు.వినతిపత్రాన్ని ప్రభుత్వానికి సిఫారస్సు చేస్తానని తెలిపారు.గిరిజన చట్టాలకు ఎటువంటి విఘాతం కలగదని అన్నారు.డీసీఎస్ఓ సర్దార్ సింగ్ కలిసి వినతిపత్రం ఇచ్చారు.ప్రభుత్వానికి వెంకటాపురం,వాజేడు మండలాలకు చెందిన రెండు వందలమంది ఇసుక సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇద్దరు బైక్ దొంగల అరెస్ట్

**మరిపెడ,ఫిబ్రవరి(ప్రజా జ్యోతి)**
గుట్టుచప్పుడు కాకుండా ద్విచక్ర వాహ నాలను అపహరిస్తున్న ఇద్దరు దొంగల ను మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. స్థానిక ఎస్సై బోలగాని సతీష్ తెలిపిన వివరాల ప్రకారం..మరిపెడ మండల కేంద్రంలోని కార్గిల్ స్థూపం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహ నాలపై మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి నరేష్ ,చందా సాయిబాబు ఇద్దరు అనుమా నాస్పదంగా అనిపించడంతో ఆపి తనిఖీ చేయడం జరిగింది.వారి వద్ద సరైన ధ్రువపత్రాలు లేకపోవడంతో ప్రశ్నించగా బైక్ దొంగతనాల వ్యవహారం బయటప డింది. వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి తొర్రూరు కోర్టులో హాజరు పరచగా కోర్టు వారికి రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

# పర్వతాల శివాలయం తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల



**పర్వతగిరి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**
వరంగల్ జిల్లా పర్వతగిరి గ్రామం లోని చారిత్రక పర్వతాల శివాలయం తృతీయ వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా "మహ శివరాత్రి వేడుకలు" రెండు రోజుల పాటు ఘనంగా జరుగనున్నాయి. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ప్రార్థన.తేదీ 25-02-25 ఉద యం సుప్రభాత సేవ, గణపతి పూజ, హెూమాది కార్యక్రమాలు, ధ్వజా రోహణం. అనంతరం ప్రసాదవితరణ జరుగును. సాయంత్రం మహా లింగార్చన, ధూపం దీప నైవేద్యాలు, ప్రసాద వితరణజరుగును.26-02-25 మహాశివరాత్రి రోజున ఉదయం 5-30 గంటల నుండి అభిషేకాలు, అర్చనల్ను సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, లింగోద్భవ కాలంలో రుద్రాభిషేకం జరుగును. మహా శివరాత్రి (జాగరణ), రాత్రి 7-00 గంటలకు శ్రీ శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం సాంస్కృతిక కార్యక్రమాలలో నిర్వహిస్తారు.

## వరంగల్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించిన జిల్లా పంచాయతీ కార్యదర్శి లు

**- గ్రామ పంచాయతీ ల నిర్వహణ భారం పంచాయతీ కార్యదర్శుల పై పడింది**
**- పెండింగ్ చెక్కులు చెల్లింపులు,గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి..**
**- జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్**



**పర్వతగిరి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**
వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రస్తుతము రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య గ్రామపంచాయతీ లలో నిధులు లేమి,పెండింగ్ చెక్కుల చెల్లింపులు ఫిబ్రవరి/2024 నుండి నేటి వరకు ప్రభుత్వం నుండి నిధుల విడుదల కావడం లేదు కావున గ్రామ పంచా యతీ ల నిర్వహణ భారం పంచాయతీ కార్యదర్శుల పై పడింది గత సంవత్సరకాలం నుండి ట్రాక్టర్ నిర్వహణ కి డీజిల్, ట్రాక్టర్ రిపేర్, త్రాగునిటీ పైపుల లీకేజిల మా రమ్మత్తు , గేట్ వాల్, హ్యాండ్ పంపు,మోటర్ ల నిర్వహణ, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ భారంగా మారింది. కావున ఫిబ్రవరి 28 లోపు పెండింగ్ చెక్కులు చెల్లింపులు మరియు గ్రామ పంచా యతీలకు నిధులు విడుదల చేయించుటకు చర్యలు తీసుకోవాలని తెలియజేస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) సంధ్యారాణి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ వరంగల్ జిల్లా కార్యదర్శి దయ్యాలా సదానందం, అసోసియేట్ అధ్యక్షులు పోలు రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ధర్మేందర్, వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు పట్టభద్రుల గెలుపు..

**విద్యా విలువలు తెలిసిన విద్యావేత్త..**
**కరీంనగర్ గర్వించే ముద్దుబిడ్డగా ప్రజాక్షేత్రంలోకి ప్రవేశించి సమాజాభివృద్ధికి బాటలు వేయబోతున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి..**
**పట్టభద్రుల భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి..**
**కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్..**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉమ్మడి మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఉటుకూరిని భారీ మెజార్టీతో పట్టభద్రులు గెలిపించాలని గడపగడప తిరుగుతూ విస్తృత ప్రచారాన్ని ముమ్మరం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ. నిస్వార్ధంగా నిబద్ధత, విధేయతతో సమిష్టి కృషితో సమాజం గర్వించే విధంగా అంకితభావంతో తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దిశ దిశగా నిలుస్తున్నటువంటి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో పట్టభద్రులు గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండే శ్రమను నమ్ముకుని విద్యాసంస్థలను నెలకొల్పి లక్షలాది విద్యా కుసుమాలను తీర్చిదిద్దిన విద్యావేత్త నరేందర్ రెడ్డి అని తెలిపారు. తాను నెలకొల్పిన విద్య సంస్థలలో సుమారు 5000 కుటుంబాలు ప్రత్యేకంగాను 2000 పరోక్షంగాను ఉపాధిని పొందుతున్నారని 50,000 పైచిలుకు విద్యార్థులకు ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు కార్పోరేట్ స్థాయిలో విద్యను విజయ పరంపరను కొనసాగిస్తూ ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను ఉచితంగా అందిస్తూ సమాజ సేవకునిగా గుర్తింపు పొంది విద్యతో పాటు సమాజసేవ చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకొని తెలంగాణ ఖ్యాతిని రెట్టింపు చేశారని తెలిపారు. విద్య విలువలు తెలిసిన విద్యావేత్త నరేందర్ రెడ్డిని ఈనెల 27న జరగబోయేటువంటి పట్టభద్రుల ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు క్రమ సంఖ్య రెండులో ( 1) నమోదు చేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్ ,తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడిశాల అర్జున్ గౌడ్, అంబాల జగన్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల యువరాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ శనిగరపు సాహూ, అంచనగిరి వెంకటేష్, గొడిశాల వినయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## జోడేఘాట్ లో జరిగే తుడుందెబ్బ"రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయండి

**- తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కో కన్వీనర్ ఆగబోయిన రవి పిలుపు**



**కొత్తగూడ ఫిబ్రవరి25 ప్రజాజ్యోతి**
కొత్తగూడ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర సంస్కృతిక కోకన్వీనర్ ఆగబోయిన రవి మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుందెబ్బ " రాష్ట్ర మహా సభలను ఏప్రిల్ 7,8,9.తేదీలలో గోండ్ వీరుడు ఆదివాసీల ఆశాజ్యోతి అడవిబిడ్డల విముక్తి కోసం ఆదివాసీలకు జల్!జంగల్! !జమీన్!!!ల పై సర్వ అధికారం కావాలని పోరాడి అశువులు బాసినఅమరుడు "కొమురం భీమ్" యుద్ధ భూమి అయిన ఆశిఫా బాద్ జిల్లా కెరమేరి మండలం,జోడెన్ ఘాట్ లో రాష్ట్ర మహా సభలను మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఈ రాష్ట్ర మహా సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉండబడిన జిల్లా క్యాడర్ తో పాటు రాష్ట్ర నాయకత్వం తో పాటు అనేకమంది ఆదివాసి గిరిజనులు హాజరౌతున్నారని ఈ మహా సభ లలో ఆదివాసీల అస్తిత్వం,రాజ్యాంగం లోని ఆది వాసీల హక్కులు,చట్టాలు,విధ్వంసం అవుతున్న ఆదివాసీల జీవన విధానం, భూముల పరాయికర్ణ,బూర్జువ రాజకీయ పార్టీలు,ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల అనుసరిస్తున్న ద్వందా విధానాల పై పోరాట కార్యాచరణ అనే అంశాల పైన మహా సభల లో కార్యాచరణ ఉంటుందని ఈ మహా సభలకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ, ప్రొపెసర్ ఎమ్మెల్సీ కోదండరాం, ప్రొపెసర్ కాశీమ్,అడ్వకేట్ త్రినాధరావు, మహాసభలో పాల్గొంటారు ఈ రాష్ట్ర మహా సభలలో ఆదివాసీ తెగల వారి సాంస్కృతికకళారుపాలు ఉంటాయని రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి వివరించారు కార్యక్రమం లో రాష్ట్ర కో కన్వీనర్ సిద్దబోయిన సంజీవ్,జిల్లా అధ్య క్షులు కుంజ నర్సింగరావు, జిల్లా ఉపా ధ్యక్షులు అలెం జంపయ్య,లక్ష్మీ నారాయణ, సచిడం రమేష్,అలెం సతీష్,పెనుక సారయ్య,చింత రాజు పాల్గొన్నారు.

# వంగర కైలాస కళ్యాణి క్షేత్రంలో శివరాత్రి వేడుకలకు ముస్తాబు

**మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.సోదరుడు పి.వి.మనోహర్ రావు**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి..**

.స్వర్గీయ మాజీ ప్రధాని పి.వి.స్వస్థలం హనుమకొండ జిల్లా వంగర గ్రామంలో బుధవారంనాడు కైలాస కళ్యాణి క్షేత్రంలో జరిగే శివరాత్రి వేడుకలకు ముస్తాబైనట్లు అలయ శాశ్వత చేర్మన్,స్వర్గీయ మాజీ ప్రధాని పి.వి.సోదరులు పి.వి.మనోహర్ రావు తెలిపారు.బుధవారం ఉదయం నుండి అర్ధరాత్రి లింగోద్భవ సమయం వరకు అర్చన అభిషేకాలు, అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో మహన్యాస పూర్వక రుద్రభిషిక కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూసుమారు 900 యేండ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయ ప్రాశస్త్యం వివరిస్తు గ్రామ చెరువు మధ్యలో ఒక ద్వీపంపై వెలసిన ఈ దేవాలయం నాడు ప్రధానిగా పి.వి.పనిచేసిన సమయంలో ఇంటికి కాపలాగా వున్న సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ లోని ఒక కానిస్టేబులుకు శివుడు కలలో సాక్షాత్కరించి తాను మట్టి దిబ్బపై శిథిలమై వున్న వెలిసానని ఆ దేవాలయం నుండి బయటికి తీయాలని కోరడం కలలో వచ్చిన అంశాన్ని కమాండెంటుకు ఇతర సిబ్బందికి తెలపగా మరుసటి రోజు గ్రామస్థుల సహకారంతో శిథల దేవలాయంపై పడివున్న రాళ్లను తొలగించగా ప్రాణ వట్టం నష్టపోయిన స్థితిలో వుండి రెండున్నర అడుగుల శివలింగం బయటపడింది. ఈ విషయాన్ని గ్రామస్తుల తనకు వివరించగా వెంటనే తాను నాటి ప్రధాని స్వర్గీయ పి.వీ.కి తెలుపగా దేవాలయ పునఃనిర్మాణం కొరకు అప్పటి ముఖ్యమంత్రి కె.విజయభాస్కరరెడ్డి ని ఆదేశించగా ఆయన దేవాలయ శాఖ ఆగమ శాస్త్ర పండితులు సత్యనారాయణ సిద్దాంతితో కూడిన బ్రుందాన్ని



వంగరకు పంపి దేవాలయ చరిత్రపై అధ్యయనం చేయడం ఇదే స్థానంలో నూతన దేవాలయం నిర్మంచి పునః ప్రతిష్ఠా కార్యక్రమాలు చేయాలని సూచించారు.. దీనివల్ల వంగర గ్రామానికి మరో వందేళ్ల చరిత్ర సాకారమవుతుందని పేర్కొన్నారు .సిజియఫ్ నిధులతో చేపట్టిన ఈ ఆలయం ఆటు పోట్లు ఎదర్కొని పూర్తయిన ఈ ఆలయం కైలాస కల్యాణి ఆలయంగా ( హరిహర గాయత్రి)ప్రతిష్ఠా మహోత్సవాలు వైభవంగా 2004 పూర్తి చేసుకుంది.విశాలమైన గర్భగుడి, కళ్యాణి అమ్మవారితో పాటు అనేక ఉపదేవతలు ప్రజలకు దర్శనమిస్తారు.ఉమ్మడి రాష్ట్రంలో దేవాదాయశాఖ మంత్రిగా పని చేసిన పొన్నాల లక్ష్మయ్య ప్రత్యేక చొరవతో నిధులు విడుదల చేయడంతో మరింత అభివృద్ధి చెందింది.గత యేడాదిన్నర కాలంలో స్వంత నిధులతో టేకుడోర్లు,గత పదిహేను రోజులుగా మంచినీటి వసతి,విద్యుత్ మరమ్మత్తులు, అర్థ చంద్రకార మంటపం కార్యక్రమాలకు మూడున్నర లక్షలు వెచ్చించానని,గతంలో స్వంత భూమిని అమ్మి వచ్చిన డబ్బులు బ్యాంకలో జమచేయబడిన డబ్బులపై వడ్డీ రూపేన వచ్చిన డబ్బులను పూజారికి,వాచ్ మెన్ జీతాలకై అందిస్తున్నాని మనోహర్ రావు తెలిపారు. గ్రామస్థులు పెరిగిన ఊరు,చదివిన బడి,ఊరి గుడిని మరవొద్దని వాటి అభివృద్ధికి సంపాదనలో కొంత మొత్తాన్ని కైంకర్యం చేయాలని కోరారు...కైలాస కల్యణి దేవాలయ అభివృద్ధికి ప్రజలు మరింతగా సహకారం అందించాలని తాము అందించే సహాయాన్ని దేవాలయ అకౌంట్ (తెలంగాణ గ్రామీణ బాంకు వంగర) అకౌంట్ నెం7112025554 12 జమ చేసి భగవత్ ఆశిస్సులు పొందాలని మనోహర్ రావు కోరారు.

## మా భూములకు సరైన పరిహారం చెల్లించి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు మొదలుపెట్టాలి




**పర్వతగిరి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

మండలంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే భూములు కోల్పోతున్న ఏనుగల్ గ్రామరైతులు మంగళవారం రోజు పర్వతగిరి ఎమ్మార్వో ని కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. గత రెండు రోజుల నుండి రైతుబంధు తొలగించడం కోసం సర్వే కొరకు ఎ ఈ ఓ ని ఫీల్డ్ మీదికి పంపడం జరిగింది. రైతులు సర్వే చేయకుండా ఆపడం జరిగింది. దీనిపై రైతులు ఎమ్మార్వో ని అడగ కలెక్టర్ వద్ద నుండి ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. మా భూములకు ప్రభుత్వం ప్రకటించిన ధర సరిపోవడం లేదని గ్రీన్ఫీల్డ్ హైవే కి భూములు ఇవ్వకుండా రైతులు కోర్టుకు సైతం వెళ్లడం జరిగింది. కోర్టులో కేసు ఉండగా ఎమ్మార్వో సర్వేకు పంపడం రైతులకు తీరని అన్యాయం చేసినట్టు అవుతుందని రైతులు ఎమ్మార్వో కి రాతపూర్వకంగా మరొకసారి విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివ కళ్యాణానికి ముస్తాబైన ఆలయాలు

**టేకుమట్ల ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్ల మండలం లోని వివిధ గ్రామాల శివాలయాలల్లో శివరాత్రి సంద ర్భంగా శివపార్వతుల కళ్యాణానికి వివిధ విద్యుత్ దీపాల అలంకర ణలతో ముస్తాబైన ఆలయాలు అలాగే విశ్వవిందు పరిషత్ ప్రగాఢ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రామకృష్ణ గౌడ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బోర్నపల్లి గుట్టపై గట్టు మల్లన్న జాతర బుధవారం శివరాత్రి రోజున అఖండ దీపం దర్శనమిస్తుందని మండల ప్రజలు ప్రక్కన ఉన్న కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఆ దేవుని యొక్క కృపకు పాత్రులు కావాలని తెలిపారు.ఉదయం వేద పండితుల మధ్య అభిషేకం, పూజ కార్యక్రమాలు అలాగే ఒగ్గు కళాకారులతో మల్లన్న పట్నాలు వేయడం జరుగుతుందన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం,విద్యుత్ దీపాలు, వాటర్,రోడ్డు సౌకర్యం దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకు ండా అన్ని సౌకర్యాలు బోర్నాపెల్లి గ్రామ ప్రజలు ఏర్పాట్లు చేశారన్నారు.34

## యువత సేవ దృక్పథం అలవర్చుకోవాలి

**- జిడబ్ల్యూఎంసి మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా**



**పర్వతగిరి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎడ్యుకేట్ ఏ జనరేషన్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు జి డబ్ల్యూ ఎం సి మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా అన్నారు. మంగళవారం రోజు పర్వతగిరి మండల కేంద్రం లో సామాజిక కార్యకర్త గారే జయరాజ్ ఆద్వర్యంలో యువతకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ యువత సామాజిక సేవ కార్యక్రమాలలో ముందుండాలని మరి ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు చదువు విషయంలో సహాయం అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో విద్యార్థుల కొరకు నిర్వహించబోయే కార్యక్రమాల గురించి చర్చించి సలహాలు సూచనలు అందించారు. దబ్బేట య లాద్రి, జంగిలీ యాకయ్య, జెరిపోతుల వంశీ కృష్ణ, సురేందర్,తేజ,ఠాగూర్,ప్రదీప్,కలాం,పాల్గొన్నారు.

## ప్రశ్నించే ప్రజా గొంతుక అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

**- అవినీతి అవకాశవాదులను ఓడించండి**

**- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**నర్సరాపేట/ప్రజాజ్యోతి**



నర్సంపేట పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సమాజం పురోగతిపై సమగ్ర అవగాహన కలిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కి ఎంసిపిఐ(యు) సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు నర్సిరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి పోరాడే ప్రజా గొంతుకను గెలిపించుకోవాలని కోరారు. సమస్యలపై అవగాహన లేని అవినీతి అవకాశవాద అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు.వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న టిఎస్ యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేళ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలి లో ప్రశ్నించి, సమస్యల పరిష్కారానికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పిఆర్ సి, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. తన పదవికాలంలో ఆరేళ్ల పాటు రెగ్యులర్, కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ లో విద్యా రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కోసం పనిచేశానని ఆయన అన్నారు. గతంలో లో కెసిఆర్ ప్రభుత్వం 7.5 శాతం పిఆర్సి ఇస్తామంటె 30శాతం సాధించడంలో వారు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. పాఠశాలలలో మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. రాబోయే మేనెలలో ఉపాధ్యాయ పదోన్నతులు వుంటాయని అయన చెప్పారు. పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి ఉద్యోగ సంఘాలతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయ ప్రతినిధిగా శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉండే అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## మరిపెడ పాఠశాల సముదాయ సమావేశంలో ఘనంగా కృత్యమేళా

**మరిపెడ,ఫిబ్రవరి25 (ప్రజాజ్యోతి)**



మున్సిపాలిటీలోని,మరిపెడ పాఠశాలలోమరిపెడ పాఠశాల సముదాయ సమా వేశంలో మంగళవారం ఘనంగా కృత్య మెళా నిర్వహించారు.ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని మరిపెడ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏర్వ అనంతరావు రిబ్బన్ కటింగ్ చేసి ఆవిష్కరించడం జరిగింది.ఈ మేళాలో పాఠశాల సముదాయంలోని 18 పాఠశాలలు పాల్గొనడం జరిగింది. తెలుగు ,ఆంగ్లం,గణితం,పరిసరాల విజ్ఞానం విషయాలలో బోధన అభ్యసన సామాగ్రిని ప్రదర్శించడం జరిగింది.ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్లు వెంకన్న, శ్రీనివాస్ మరియు న్యాయ నిర్ణీతలు ఆంగ్లంలో బయగాని రామ్మోహన్, తెలుగు మంజుశ్రీ, గణితం బాబురావు, పరిసరాల విజ్ఞానం జనార్ధనచారి వ్యవహరించారు.ఇందులో దక్న తండా అత్యధికంగా బహుమతులు సాధించడం జరిగింది.తర్వాత మరిపెడ పాఠశాల,తదితర పాఠశాలలు విజేతలుగా నిలవడం జరిగింది. విజేతలకు షీల్డ్ మరియు ప్రశంసా పత్రములు అందజేయడం జరిగింది. సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని పాఠశాలలు కూడా బోధనాభ్యాసన సామాగ్రిని అద్భుతంగా తయారు చేశారని,ఈ యొక్క సామాగ్రిని బోధనా ప్రక్రియలో ఉపయోగించి విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. ప్రధానోపాధ్యాయులందరూ ఎప్పటికప్పుడు జిల్లా నుండి అడిగేటువంటి సమాచారాన్ని సత్వరమే అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మరిపెడ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమ్మి,సిఆర్పి రమేష్,వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాలను చేరుకోవాలి : వందేమాతరం రవీంద్ర

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి) :**




విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటిని చేరుకోవడానికి నిబద్ధతతో శ్రమించాలని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు వందేమాతరం రవీంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని టీజీఆర్ఎస్, జెసి బాలికల గురుకుల పాఠశాల లో ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సమాజానికి మంచి చేయడానికి విద్య తోడ్పాడాలని అన్నారు. కొడకండ్ల గురుకుల పాఠశాలలో విద్య తో పాటు వినయాన్ని, సేవ గుణాన్ని నేర్పుతుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అనారోగ్యం తో మృతి



**కొత్తగూడ ఫిబ్రవరి 25ప్రజాజ్యోతి**

మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కీర్తి నారాయణ గారు అనారోగ్య కారణాలతో స్వర్గస్తులైనారు అట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కీర్తి నారాయణ పార్దేవదేహానికి పూలమాలవేసి నివాళీలర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య డిసిసి ఉపాధ్యక్షులు వీరనేని వెంకటే శ్వర్లు. మాజీ ఎంపిటిసి హలవత్ సురేష్. మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్. బీసీ సెల్ నాయకులు కట్రోజ్ బిక్షపతి. బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శిరబోయిన కళ్యాణ్. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బోడ ఈర్య నాయక్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సయ్యద్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. 47

## శ్రీ సోమేశ్వర ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమ స్థలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝూన్సి రెడ్డి

**పాలకుర్తి ఫిబ్రవరి25( ప్రజా జ్యోతి)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని మండల కేంద్రంలో నిర్వహించే మహా అన్నదాన కార్యక్రమానికి సంబంధించిన స్థల పరిశీలనను బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మహాశివ రాత్రి పర్వదినానికి వచ్చే భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం



నిర్వహించడం జరుగు తుందని, భక్తులకు సేవ చేయడం గొప్ప అవకాశని, శ్రీ సోమేశ్వర స్వామి మహా అన్నదాన కార్యక్రమాన్ని మాకు అవకాశం ఇవ్వడం అదనంగా ఉందని తెలిపారు. స్వామి ఆశీస్సులతో సమాజంలో సేవా భావాన్ని పెంపొందించు కోవడానికి సంతోషంగా ఉందని,అ ందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బైరు భార్గవ్, మొలుగూరి యాకయ్య, భాస్కర్ రెడ్డి, నారగోని ఎల్లయ్య గ్రామ నాయకులు పాల్గొన్నారు. 48

## ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలి

**- తీన్మార్ మల్లన్న టీం నియోజకవర్గ ఇన్చార్జి కాసోజ్ బ్రహ్మచారి**

**పాలకుర్తి ఫిబ్రవరి25 ( ప్రజా జ్యోతి)**



ఎమ్మెల్సీ ఎన్నికలలో వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బీసీ బిడ్డ పూల రవీందర్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని తీన్మార్ మల్లన్న టీం నియోజక వర్గం ఇంచార్జీ కాసోజు బ్రహ్మచారి అన్నారు. మండల కేంద్రంలోని బుధవారం వివిధ గ్రామాలలో పర్యటించి ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులను కలసి ప్రశించే గొంతుక పూల రవీందర్ కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల ని,బీసీ అభ్యర్థులను గెలిపించి చరిత్ర సృష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు ఎల్ విజయ్,రాజు,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సన్ రైజర్స్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఎస్సెస్సీ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం

**- హాజరైన ఎన్ హెచ్ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య**

**- హాజరైన హైకోర్టు మాజీ ఏజిపీ గౌతం కుమార్, డిఎస్ఓ జయదేవ్,డాక్టర్ పోరిక రవీందర్**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

విద్యార్థులు కష్టమైన ఇష్టంగా చదువులో గొప్పగా రాణించి ప్రయోజకులు కావాలని జాతీయ మానవ హక్కుల కమిటి(ఎన్ హెచ్ ఆర్ సి)రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు.రాత్రి ములుగు జిల్లా కేంద్రంలోని సన్రైజర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు,పాఠశాల 5వ వార్షికోత్సవ సమావేశానికి హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ ఏజీపి గౌతమ్ కుమార్,జిల్లా విద్యాశాఖ సైన్స్ అధికారి అప్పని జయ దేవ్,ప్రముఖ వైద్యుడు డాక్టర్ పోరిక రవీందర్,ఎండి ఫిజిషియన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైన సమావేశంలో మొగుళ్ళ భద్రయ్య మాట్లాడారు. సరాసరి వంద సంవత్సరాల జీవితంలో మొదటి 25 సంవత్సరాలు కష్టపడి చదువులో రాణించినట్లైతే మిగతా 75 సంవత్సరాలు హ్యాపీగా జీవించవచ్చని, మొదటి 25 సంవత్సరాలను ఎంజాయ్ గా తీసుకుంటే మిగతా 75 సంవత్సరాలు కష్టపడాల్సి వస్తుందని, విద్యార్థులు ఒక ప్రణాళికతో పట్టుదలతో ముందుకు పోవాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు.పరీక్ష హాల్లోకి పోయేముందు ఎలాంటి భయం,సంకోచం లేకుండా పోవాలని చక్కనైన రైటింగ్ స్కిల్స్ తో పేపర్ ప్రజెంటేషన్ చేయాలని సూచించారు. మనం తలుచుకుంటే ఏది కష్టమైంది కాదని కష్టాన్ని ఇష్టంగా భావిస్తే అన్ని సులభమేనని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను,పెద్దలను గౌరవిస్తూ వారి ఆశీస్సులతో ముందుకెళ్లాలని అలాంటి వారే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని పేర్కొన్నారు.పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాలేజీ చదువుల్లో ఇష్టమైన గ్రూపును ఎంచుకోవాలని, వయసును ప్రభావితం చేసే కొన్ని అంశాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గొప్ప ఆశయం కోసం చక్కగా చదువుకోవాలని అన్నారు. ములుగు మారుమూల ప్రాంతంలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉత్తమ విద్యను అందిస్తూ,నైతిక విలువలను నూరిపోస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అనేక కష్ట నష్టాలను ఓర్చుకొని విజయవంతంగా పాఠశాలను నిర్వహిస్తున్న కరస్పాండెంట్ పెట్టెం రాజును అభినందించారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు తీసుకు రావడానికి కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని,సిబ్బందిని అభినందించారు.పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలు చేసిన పాదపూజ కార్యక్రమం గొప్ప అభినందన విషయమని పేర్కొన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతో అలరించాయి. 10వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చేసిన పాదపూజ కార్యక్రమం ఎంతో ఎమోషన్,ట్రెడిషన్ గా ముచ్చట గొలిపిందని పలువురు అతిథులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు ప్రతి విద్యా సంస్థలో నిర్వహించాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, ఎన్ హెచ్ఆర్ సి సోషల్ మీడియా టీం కోడిపాక రవి,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమ నాయకుడు కోగిల మహేష్, విద్యాశాఖ ప్రతినిధులు విక్రమ్ కుమార్,అంగోత్ రాజు,పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్,పాఠశాల ఫౌండర్ భరత్ కుమార్,మాజీ విఆర్ఓ సూరయ్య, సముద్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తల నీలాల కుంభకోణంపై తహసిల్దార్ కి వినతి

**- రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్**

**పర్వతగిరి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకూబ్ షా వలి బాబా దర్గా లో అన్ని వర్గాలకు చెందిన భక్తులు తమ కోరికలు తీర్చాలని ఉద్దేశంతోనే తలనీలాలు సమర్పిస్తే భక్తు సమర్పించిన తలనీలాలను దర్గా అధికారులు కొంతమంది దళారులతో కుమ్మక్కై తలనీలాలను అమ్మిన కొన్న వారిపై అధికారులపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని పర్వతగిరి తాసిల్దార్ కి రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన అన్నారం షరీఫ్ యాకోబు షావలి దర్గకు రాష్ట్రవ్యాప్తంగా కులాలకు మతాలకు అతీతంగా భక్తులు వచ్చి వారి మొక్కుకున్న కోరికలు నెరవేర్చాలనే ఉద్దేశంతో భక్తులు తలనీలాలు సమర్పించడంతో భక్తులు సమర్పించిన తలనీలాలను ప్రభుత్వ నిబంధన ప్రకారం టెండర్ వేసి తలనీలాలను వేలంపాట ద్వారా అమ్మవలసిన దర్గా అధికారులు విధులు నిర్వహిస్తూ దళారులతో కుమ్మక్కై జిల్లా అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే దర్గా అధికారులు దళారులతో కుమ్మక్కై 60 లక్షల రూపాయలను కాజేసిన వారిని ఇంతవరకు గుర్తించకుండా కాలయాపన చేయడమే కాకుండా తలనీలాల కుంభకోణాన్ని నీరు కార్చే ప్రయత్నం జరుగుతున్నాయని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత వరంగల్ జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా తలనీలాలు అమ్మిన వారిని ఉన్న వారిని వెంటనే గుర్తించి వారిపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి ఇలాంటి సంఘటనలు వరంగల్ జిల్లాలో పునరువృతం కాకుండా చూడవలసిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కన్నె రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం..

**ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తి చిన్న మైల్ అంజిరెడ్డి..**

**- ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత తన జీతం డబ్బులతో ప్రభుత్వ పాఠశాలల పునర్ధరణ..**

**- బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్..**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ నియోజక వర్గాల ఎమ్మెల్సీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపు కోసం ఎల్కతుర్తి మండల బిజెపి అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ ఆద్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది అనంతరం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతు ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న వ్యక్తి చిన్నమైల్ అంజిరెడ్డి ఎం ఎల్ సి గా గెలిచిన తర్వాత తన జీతం డబ్బుల తో ప్రభుత్వ పాఠశాలల పునర్ధరణ చేస్తానని అంతేకాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకా శాలు మరియు ప్రభుత్వ ఉద్యోగు లకు ఎలాంటి ఒత్తిడి లేకుంట ఫ్రీ హెల్ప్ లైన్స్ ను ప్రారంభిస్తానని అస లు తెలంగాణ అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం అవుతుంది. అందువ లన పట్టభద్రులు ఆలోచించి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపు కోసం మొదటి సిరియల్ నెంబరు పై(1) వేసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి



సీనియర్ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల శక్తి కేంద్రం అధ్యక్షులు బూత్ అధ్యక్షులు ప్రతి గ్రామ ప్రభారీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివరాత్రికి ముస్తాబైన కుంకుమేశ్వర ఆలయం

**ఏర్పాట్లు పరిశీలించిన ఎసిపి, ఆర్డీఓ.**





**పరకాల, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి.**
పరకాల పట్టణంలోని ప్రముఖ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమైంది. మంగళవారం ఆలయ చైర్మన్ కొలుగురు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ముస్తాబైన కుంకుమేశ్వర ఆలయాన్ని పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఆర్డిఓ డాక్టర్ నారాయణ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుంకుమేశ్వర ఆలయంలో జరుగు శివరాత్రి మహోత్సవానికి పరకాల చుట్టుపక్కల గ్రామాల నుండి చాలామంది భకులు విచ్చేయుచున్నారని వారికి సౌకర్యాలు ఆలయంలో ఏర్పాటు చేయాలని శానిటేషన్ మంచినీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. భక్తుల రక్షణకు మహిళా పోలీసులు, పోలీసుల నిఘ పెంచుతున్నామని ఏసిపి తెలిపారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ పూజారి సంపత్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని, ఆలయంలో ప్రసాద వితరణ జరుగుతుందని భక్తులందరూ ఆలయంలో జరుగు కార్యక్రమాలను తిలకించి తీర్థప్రసాదలు స్వీకరించాలని కోరారు. అనంతరం ఆర్డిఓ, ఎసిపి, మున్సిపల్ కమిషనర్, సిఐ ,మున్సిపల్ ఏఈలకు పాలకమండలి శాలువాలతో సన్మానించారు. పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, పరకాల సిఐ క్రాంతికుమార్, మున్సిపల్ ఏఈ రంజిత్, ఆలయ అర్చకులు పాలక మండలి పాల్గొన్నారు.


# శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి...**



నేటి శివరాత్రి పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు విద్యుత్ దీపాలంకరణలతో వెలుగులు చిమ్ముతూ ముస్తాబైనాయి. మండలంలోని ముత్తారం గ్రామంలో గల త్రికుటేశ్వరాలయంలో, కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో అధికారులు శివరాత్రి ఏర్పాట్లను పూర్తి చేశారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఉదయం అభిషేకములు, సాయంత్రం 6..50 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించబడతాయని కార్యనిర్వాహణాధికారి పి కిషన్రావు తెలిపారు .ముత్తారం గ్రామంలో గల గ్రామంలో అతి పురాతన త్రికుటేశ్వరాలయంలోని మహా మృత్యుంజయస్వామి కళ్యాణం నేడు కన్నుల పండుగగా జరగనుంది. అంతేకాకుండా గురువారం 27న రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ భక్తులకు ఆశీర్వ చనం, ప్రవచన కార్యక్రమాలు ఉన్నట్లు ఆలయ ఛైర్మన్ ఏనుగు వెంకట సురేందర్రెడ్డి తెలిపారు. 2020 జనవరి నెలలో ఆలయాన్ని సందర్శించడానికి వచ్చిన సిద్ధ ఆశ్రమ పీఠాధిపతి రాజ యోగి సిద్దేశ్వర మహారాజ్ దైవత్వం ఇప్పటికీ నిలవై ఉందని చెబుతూ స్వయంగా తన చేతుల మీదుగా ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించి నేటి నుంచి పూజలు నిర్వహించాల్సిందిగా స్థానికంగా ఉండే భక్త బృందాన్ని ఆదేశించారు. నాటి నుంచి భక్త బృందం సుమారు 10 రోజులకోసారి పూజా కార్యక్రమాలను నిర్వహించగా స్థానికంగా ఉండే యువత, గ్రామస్థులు, చుట్టుపక్కల వారు ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తూ ఆలయ అభి వద్ధికి నడుం బిగించారు. రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ మహా మృత్యుం జయ, సుదర్శన, హెూమాలు నిర్వహించి, విశిష్టత ఈ భక్తులకు వివరించారు. నేటి నుండి జరుగబోయే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివ పార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా జరు గుతుందని ఆలయ ఛైర్మన్ ఏనుగు వెంకట సురేందర్రెడ్డి తెలిపారు. కాగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## కోట గుళ్ళలో నేడే శివ కళ్యాణ మహోత్సవం



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 25**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో నేడు శివ కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు నేడు బుధవారం నుండి 28 శుక్రవారం వరకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు శివ రాత్రి పర్వదినం సందర్భంగా నేడు ఉదయం గణపతి పూజతో అర్చకులు గంగాధర్, నాగరాజులు కార్యక్రమాలకు అంకురార్పణ చేయనున్నారు మొదట గణపతి పూజతో పూజలు ప్రారంభం కానున్నాయి. స్వామివారికి రుద్రాభిషేకం మధ్యాహ్నం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ, రాత్రి 8 గంటలకు శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు హాజరుకానుండగా పరిరక్షణ కమి టీ ఆధ్వర్యంలోభారీఏర్పాట్ల చేస్తున్నారు.

# నేడు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయంలో నేటి నుండి మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజుల వరకు ఘనంగా జరుగుతాయి. ఈ మూడు రోజుల శివరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి అనేక సం ఖ్యలో భక్తులు వచ్చి రామలింగేశ్వర స్వామిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తిరుగు ప్రయాణంలో రామప్ప సరస్సులో బోటు షికారు చేసి తి రుగు ప్రయాణం చేస్తుంటారు. ఇలా సంవత్సరానికి ఒ కసారి జరిగే మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతాయని ఈఓ బిల్లా శ్రీనివాస్ అన్నారు.



**బుధవారం శివపార్వతుల కళ్యాణం**

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుధవారం నుండి మూడు రోజులపాటు రామప్ప దేవాలయంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి. బుధవారం సాయంత్రం 11 గంటల 30 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణం వేదమంత్రాలతో భక్తి శ్రద్ధలతో పూజల సమక్షంలో కళ్యాణం జరుగుతుంది. ఈ కళ్యాణానికి దంపతులు చాలామంది కూతురును శివపార్వతుల కళ్యాణాన్ని తిలకిస్తారు.

**గురువారం స్వామివారి రుద్రాభిషేకం**

రెండో రోజు గురువారం స్వామివారి రుద్రాభిషేకం గణపతి పూజలు నిర్వహిస్తారు. రాష్ట్ర నలుమూల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి రుద్రాభిషేకంలో పాల్గొని వారి కోరికలను కోరుకుంటూ పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు పూజారులు వేదమంత్రాలతో భక్తులకు పూజలు నిర్వహిస్తారు. గురువారం సాయంత్రం అగ్నిగుండాలు ఏర్పాటు చేసి మంటలు ఏర్పాటు చేస్తారు.

**గణపతి పూజలు**

శుక్రవారం మూడు రోజుల పాటు జరిగిన శివరాత్రి ఉత్సవాలకు శుక్రవారం రోజున గణపతి పూజలు నిర్వహించి భక్తులు వారి వారి మొక్కలను రామలింగేశ్వర స్వామికి అప్పజెప్తారు. భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలతో పూజలు నిర్వహించి అగ్నిగుండాలు శుక్రవారం తెల్లవారు జామున నాలుగు గంటలకు అగ్ని గుండాలు ఏర్పాటు చేసి అందులో భక్తిశ్రద్ధలతో పూజారులు భక్తులు అగ్నిగుండంలో నడుస్తూ వారి కోరికలను తీర్చాలంటూ పూజలు చేస్తారు. నేడు జరిగే శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంపత్ రావు అలాగే అన్ని శాఖలు చెందిన అధికారులు ఏర్పాట్లను పరిశీలించి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు ఉండాలని, జాగారం సమయంలో మద్యం సేవించి కొందరు తిరుగుతుంటారు. ఆ సమయంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించడం జరిగుతుందని పేర్కొన్నారు.

# లోవోల్టేజితో నాగారం రైతుల ఆందోళన





**హసన్‌పర్తి, ఫిబ్రవరి-25(,ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం నాగారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని సూదన్ పల్లి ఫీడర్ కింద గల నాగారం గ్రామంలో లోవోల్టేజి కారణంగా వ్యవసాయ వినియోగం విద్యుత్ మోటార్ లు తరుచూ కాలిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నాగారం గ్రామ సూదన్ పల్లి రోడ్డు కు గల తాటివనంలో కొంత మంది రైతులకు చెందిన దాదాపు 75 వ్యవసాయ వినియోగ విద్యుత్ మోటార్ లు ఒక ట్రాన్స్ ఫార్మర్ కలదు. 75 మోటార్ లకు ఒక్కటే ట్రాన్స్ ఫార్మర్ ఉండడం వల్ల విద్యుత్ సరిగా అందక, లోవోల్టేజి కారణంగా తరుచూ విద్యుత్ మోటార్ లు కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ కింద మోటార్ లు కల రైతులందరు కలిసి రెండు ట్రాన్స్ ఫార్మర్ లు ఉంటే, ఒక ట్రాన్స్ ఫార్మర్ కింద సగం మోటార్ లు, మరో ట్రాన్స్ ఫార్మర్ కింద సగం మోటార్ లు ఉంటే లోవోల్టేజి బాధ ఉండదని గ్రహించి,ఈ మధ్యకాలంలో స్థానిక ఎమ్మెల్యే ను కలిసి తమ బాధను చెప్పు కొని, అదనపు ట్రాన్స్ ఫార్మర్ కావాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కొత్త ట్రాన్స్ ఫార్మర్ మంజూరి చేయించారు. మంజూరి అయిన ట్రాన్స్ ఫార్మ ర్ ను బిగించుటకు రైతులు పాత ట్రాన్స్ ఫార్మర్ ప్రక్కనే ఒక గద్దెను నిర్మిం చారు. తమ స్థలంలో గద్దెను నిర్మించారని ఒక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు గద్దెను సోమవారం కూల్చివేశారు. దీంతో అక్కడి రైతులు ట్రాన్స్ ఫార్మర్ గద్దెను కూల్చివేయడంపై హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

## విద్య శాఖ మంత్రిని తక్షణమే నియమించాలి

**- ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**
**- ఎస్ఎఫ్ఐ వర్ధన్నపేట మండల నూతన కమిటీ ఎన్నిక**

**వర్ధన్నపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని తక్షణమే కేటాయించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ వర్ధన్నపేట మండల మహాసభ నిర్వహించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ హాజరై మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. విద్య రంగానికి విద్యశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గు చేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం పూర్తయినప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోగా విద్యా శాఖ మంత్రిగా వ్యవహరిస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యల పైన మాట్లాడక పోవడం చాలా విడ్డూరంగా ఉంది అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వం పైకి ఆందోళనలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వర్ధన్నపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఇస్లావత్ కళ్యాణ్ నాంపల్లి శివకుమార్ మండల సహాయ కార్యదర్శిగా కార్తీక్ ఉపాధ్యక్షుడిగా రాపోలు రామ్ చరణ్ తేజ, సిద్దు మండలం కమిటీ సభ్యులుగా భూక్య ఉమేష్ చంద్ర, భూక్య వంశీ, హరీష్, నితిన్, సాయి నవీన్ లతో మొత్తం 11 మందితో నూతన కమిటీని ఎన్నుకో వడం జరిగింది. సాంబరాజు వంశీ సాయికుమార్ రాజబాబు పాల్గొన్నారు...

## పార్కింగ్ స్థలాలను పరిశీలించిన ఎస్సై

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 25**

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళులో మహాశివరాత్రి పర్వదిన శివపార్వతుల కళ్యాణం సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలను ఎస్సై రేఖ అశోక్ పరిశీలించారు. శివ పార్వతుల కళ్యాణాన్ని వీక్షించేందుకు వస్తున్న భక్తులు చెల్పూర్ నుండి ధర్మారావుపేట మీదుగా వచ్చే వాహనాలు ఐకెపి సెంటర్ లో ద్విచక్ర వాహనాలు కార్లు పార్కింగ్ చేయాలని తెలిపారు. అదేవిధంగా గాంధీనగర్ వెలుతుర్లపల్లి మీదుగా వచ్చే భక్తులు సినిమా థియేటర్, వెంచర్ సమీపంలో వాహనాలను పార్కింగ్ చేయాలని ఎస్సైతెలిపారు. ప్రతి ఒక్కరు వాహనాలను పార్కింగ్ స్థలాలలో మాత్రమే నీలపాలని,ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపితె జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

# కర్ర శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.



**రాయపర్తి, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి.**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి తండ్రి ఆశిరెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.వారితోపాటు ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్,రాయపర్తి మండలం అధ్యక్షుడు నూనె అనిల్. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగందుల శ్రవణ్. బీజేవైఎం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్.బీజేవైఎం రాయపర్తి మండలం అధ్యక్షుడు మంచాల సుమన్. జక్కుల సందీప్. బిజెపి. బీజేవైఎం నాయకులు. భాస్కర్. గణేష్. పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ



**మంగపేట, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ):** ఈ నెల 27 న జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. మంగపేట మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ.. భద్రత విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏటూరునాగారం సీఐ శ్రీనివాస్ , మంగపేట ఎస్సై టివి ఆర్ సూరి తదితరులు ఉన్నారు.

# విద్యుత్ శాఖ ఉద్యోగులకు సేఫ్టీ కిట్లు




**వాజేడు, ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి:**

నిరంతరాయమైన విద్యుత్ సరఫరా అందించాలనే ప్రభుత్వ లక్ష్యంతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా వాజేడు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ విద్యుత్ ఉద్యోగులకు ములుగు జిల్లా విద్యుత్ శాఖ డిఈ పులుసం నాగేశ్వర్ రావు, వెంకటాపురం ఏడిఈ ఆకిటి స్వామి రెడ్డి, వాజేడు ఏఈ అర్షద్ ఆహమ్మద్ ల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ కి, అసిస్టెంట్ లైన్ మెన్ కి, ఫీల్డ్ సిబ్బందికి, సబ్ స్టేషన్ డ్యూటీ ఆపరేటర్స్ కి సేఫ్టీ కిట్లను, సేఫ్టీ బెల్ట్ లను, సేఫ్టీ జాకెట్స్ లను, హెల్మెట్ లను, టార్చిలైట్ లను, టూల్ కిట్లను, గ్లౌజ్ లను, బూట్లను, తదితర మెటీరియల్ లను మంగళవారం అందచేశారు. అనంతరం డిఈ పులుసం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఓవర్ లోడ్ ట్రాన్స్ఫార్మర్ లకు అదనంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్గడి వంశీ, ఆపరేటర్ రమేష్, తదితరులు ఉన్నారు. 33

# గంజాయి,మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి.**

జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫిబ్రవరి నెలలో నమోదైన 9 గంజాయి కేసులతో పాటు గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిసిపి షేక్ సలీమా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా హాళ్ల లో కూడా మత్తు పదార్థాల నియంత్రణకు స్లైడ్స్ వేసే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపటనున్నట్లు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాల నిర్వహించాలన్నారు. క్రీడా, ఇతర రంగాలలోని సెలబ్రిటీలతో గంజాయి, ఇతరమత్తు పదార్థాల వలన కలిగే అనరాలపై విస్తృత ప్రచారాన్ని చేయాలన్నారు.ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ నిరభ్యంతరంగా చికెన్, కోడిగుడ్లు తినొచ్చు

**- నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**- రంగశాయిపేటలో చికెన్ మరియు ఎగ్ స్నాక్స్ ఉచిత పంపిణీ**

వరంగల్ సిటీ, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి): ప్రజలందరూ ఉడికించిన చికెన్ మరియు కోడిగుడ్లను ఎలాంటి అపోహలు లేకుండా తినొచ్చని నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. మంగళవారం నగరంలోని రంగశాయిపేట గవిచెర్ల క్రాస్ రోడ్ జంక్షన్ దివ్య చికెన్ సెంటర్ వద్ద పౌల్ట్రీ బ్రీడర్స్ కోఆర్డినేషన్ అసోసియేషన్, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ, వెన్ కాబ్ చికెన్ ఆధ్వర్యంలో దివ్య చికెన్ సెంటర్ యజమాని నవీన్ రెడ్డి సౌజన్యంతో ఉచిత చికెన్ ఎగ్ స్నాక్స్ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు బర్డ్ ఫ్లూ పై అవగాహన కల్పించేందుకు నిర్వాహకులు 2వేల ఉడికించిన గుడ్లు, 2వందల కేజీల చికెన్ కర్రీ, చికెన్ 65 వంటకాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, దివ్య చికెన్ సప్లయర్స్ యజమాని కోన్ రెడ్డి నవీన్ రెడ్డి లు మాట్లాడుతూ చికెన్ ను 70 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం వల్ల ఎలాంటి వైరస్ లు అయినా పూర్తిగా నాశనం అవుతుందని, అందువల్ల చికెన్ ను తినడం వల్ల ఎలాంటి ఇబ్బంది, అనారోగ్యం ఉండదని తెలిపారు. వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ వ్యాధి సంక్రమించిందని నిరూపణ కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో



నెక్ జోన్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వెన్ కాబ్ మేనేజర్ వెంకటేష్, మార్కెటింగ్ మేనేజర్ కనకం రాజు మరియు సిబ్బంది, దివ్య చికెన్ సెంటర్ యజమాని కోన్రెడ్డి నవీన్ రెడ్డి, జి. కరుణాకర్ రెడ్డి, మండల పరశురాములు, కర్నె రవీందర్, తాళ్లపెల్లి అర్జున్, బక్కి రంజిత్, ఆరే కార్తీక్ మరియు చికెన్ ట్రేడర్లు, పౌల్ట్రీ రైతులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల నీలాల కుంభకోణంపై విచారణ జరపాలి



**పర్వతగిరి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకూబ్ షా వలి బాబా దర్గాలో అన్ని వర్గాలకు చెందిన భక్తులు తమ కోరికలు తీర్చాలని ఉద్దేశంతోనే తలనీలాలు సమర్పిస్తే భక్తు సమర్పించిన తలనీలాలను దర్గా అధికారులు కొంతమంది దళారులతో కుమ్ముక్కై తలనీలాలను అమ్మిన వారిపై, కొన్న వారిపై, సంబంధిత అధికారులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, వారి దోపిడీ చేసిన ప్రతి రూపాయిని వాక్ఫ్ బోర్డుకు తిరిగి చెల్లించాలని, మంగళవారం రోజు అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన అన్నారం షరీఫ్ యాకోబు షావలి దర్గకు రాష్ట్రవ్యాప్తంగా కులాలకు మతాలకు అతీతంగా భక్తులు వచ్చి వారి మొక్కుకున్న కోరికలు నెరవేర్చాలనే ఉద్దేశంతో భక్తులు తలనీలాలు సమర్పించడంతో భక్తులు సమర్పించిన తలనీలాలను ప్రభుత్వ నిబంధన ప్రకారం టెండర్ వేసి తలనీలాలను వేల ంపాట ద్వారా అమ్మవలసిన దర్గా అధికారులు విధులు నిర్వహిస్తూ దళారులతో కుమ్మక్కై జిల్లా అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే దర్గా అధికారులు దళారులతో కుమ్మక్కై 60 లక్షల రూపాయలను కాజేసి,ఈ ఆక్రమణకు పాల్పడిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడని పార్టీ పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆ వ్యక్తికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారం పార్టీ నాయకులు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ పతాకాన్ని వేయాలి.

**రాయపర్తి, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి.**

రాయపర్తి మండల కేంద్రము లోని పార్టీ కార్యాలయంలో, రాబోయే ఎం.పీ.టీ.సీ మరియు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో, మండలంలోని ముఖ్య నాయకు లతో మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా పనిచేయడం రాబోయే ఎన్నికల్లో విజయాన్ని సాధించడానికి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని పెంపొందించడం: గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని పెంచుకోవాలని, ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేయాలని సూచించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయకు, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేందర్రావు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, చెవ్వు కాశి నాదము, పార్టీ నాయకులు,పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, క్లస్టర్ కోఆర్డినేటర్ లు, పాల్గొన్నారు.

# బండి సుధాకర్ గౌడ్ కి ఎమ్మెల్సీ టికెట్ రావాలని పూజలు

**ఐనవోలు ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి ):**

ఉమ్మడి వరంగల్ జిల్లా ఐనవోలు మండలం పంతిని గ్రామంలో పుట్టి సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధికార ప్రతినిధి స్థాయికి ఎదిగిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రస్తుత పిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ కి రాబోయే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం రావాలని పంతిని గౌడ సంఘం నేతలు కంఠమహేశ్వర స్వామి మరియు రేణుక ఎల్లమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధికారం ఉన్నా లేకపోయినా, కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా పేరొందిన నేతగా రాష్ట్ర అధినాయకత్వానికి నమ్మినబంటుగా ఉన్న సుధాకర్ గౌడ్ సేవలను ఢిల్లీ పెద్దలు గుర్తించి ఆయనకు రాబోయే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా అవకాశం ఇస్తారని వారు ఆశా భావం వ్యక్తం చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు మడురి మల్లేశం, సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, బండి మహేందర్, చిర్ర శ్రీధర్,బండి రమేష్,మడురి రాజు(చిన్న), బరిగేలా స్వామి, బండి శ్రీనివాస్, మడురి రాజు,సమ్మెట రాజు, దంసాని ఏల్లకుమార్, కల్లేపు రాములు, సమ్మెట శ్రీను, బండి రమేష్,మేకల సుధాకర్,గుర్రపు రాము,దంసాని రాము, దంసాని బాలు,దాసరి రాజు,తుమ్మల మహేందర్,సట్ల రాజు పాల్గొన్నారు.



# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా సరఫరా జరగాలి

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
- క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ నీటి సరఫరాను పరిశీలించిన కలెక్టర్
- నీటి సరఫరా తీరు మెరుగు పట్ల కలెక్టర్, కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపిన స్థానికులు
- ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, కమిషనర్
- శివనగర్ లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనుల పురోగతి పరిశీలన



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి25 (ప్రజాజ్యోతి):** వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధి 34వ డివిజన్ శివ నగర్ లో మంగళవారం బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి చివరి ఇంటి వరకు నీటి సరఫరా జరుగుతున్న తీరును కలెక్టర్ స్థానికులను నేరుగా అడిగి తెలుసుకుని, నీటి సరఫరాను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల కారణంగా చివరి పాయింట్ (టైయిల్ ఎండ్) వరకు నీటి సరఫరాలో కొంత అంతరాయం జరిగినప్పటికీ స్థానికుల అవసరాల మేరకు బల్దియా నుండి నీటి ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని ఇటీవల స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగిన నేపథ్యంలో నీటి సరఫరాను పునరుద్ధరణ చేయడం జరిగిందని ప్రస్తుత నీటి సరఫరా తీరుపై ఎప్పటికపుడు అధికారులను అడిగి తెలుసుకోవడం జరుగుతున్నదని కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే అన్నారు. స్థానికంగా ఉన్న టైయిల్ ఎండ్ ప్రజలతో కలెక్టర్ నేరుగా మాట్లాడిన నేపథ్యంలో గతంలో నీటి సరఫరాలో సమస్య ఉండేదని, ప్రస్తుతం నీటి సరఫరా బాగుందని స్థానికులు రాజమణి, సక్కుబాయి లు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి రోజు వాటర్ సప్లై పర్యవేక్షిస్తున్న నీటి సరఫరా జరుగుతున్న తీరుపై వాకబు చేయడం పట్ల బల్దియా అధికారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి ఇట్టి పనులు పూర్తి కానున్నాయని తద్వారా శివ నగర్ ప్రాంతంలో వేసవి కాలంలో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకు ముందు దేశాయిపేట లో బల్దియాచే నిర్వహించబడుతున్న ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ లో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా జరుగుతున్న తీరుతో పాటు ధర్మసాగర్ నుండి ఫిల్టర్ బెడ్ కు ఎంత రా వాటర్ చేరుతుంది, నీటి శుద్ధీకరణకు ఎంత నిష్పత్తిలో రసాయనాలు కలుపుతారు





తదితర విషయాల్ని అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ శ్రీనివాస్, డిఈ రాజ్ కుమార్, శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏఈలు హరి కుమార్, మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.